ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -03 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 15 ఏప్రిల్ 2025

## అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు

# మళ్లీ వెలుగులు

ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలుదళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం

పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు





**గుంటూరు,,ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్) :** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. మిగతా 2లో



## పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే...

# వారు ధ్వంసం చేస్తున్నారు

- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్,ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్) ::**అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మిగతా 2లో

## నేటి తో ముగియనున్న

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...

జూన్ 2 నుంచి యువ వికాసం పథకం

ప్రారంభానికి సన్నాహాలు....




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినా 'రాజీవ్ యువ వికాసం' పథకానికి దరఖాస్తు గడువు నేటి తో ముగియనుంధి ఈ మేరకు ఈ పథకానికి ఇప్పటి వరకు దాదాపు 14 లక్షల 20 వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. వెబ్ సైట్ లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తు దారులు ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో మరిన్ని రోజులు గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకు పైగా కుల.ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి మిగతా 2లో



# భూ వివాదాలకు చెల్లు

- భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం
- గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది
- చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు
- రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి
- రెవెన్యూ సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- నా జన్మ ధన్యమైంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చారని, ధరణి పీడకలగా మారిందని, అందుకే, రైతుల సమస్యలు పరిష్కరించే చుట్టంలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, తర్వాత ప్రతి జిల్లాలోని ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. మిగతా 2లో

## మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు



- సిబిఐ, ఇడి విజ్ఞప్తి మేరకు అదుపులోకి తీసుకున్న అక్కడిపోలీసులు
- రూ.13,850 కోట్ల మేర పంజాబ్ నేషనల్‌బ్యాంక్‌ను మోసం చేసి విదేశాలకు పారిపోయిన ఛోక్సీ
- స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్టు

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది

మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్)** :తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మిగతాది 2లో...

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

- పశువులకు సరైన దాణా పెట్టలేదు
- దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
- టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ



**తిరుపతి,ఏప్రిల్14(రిపబ్లిక్ న్యూస్) :** గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు మిగతా 2లో

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన

కడప, నెల్లూరు, విజయనగరంలో

ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు

సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ

ఉపసంహరించుకోవాలని డిమాండ్



కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. మిగతా 6లో

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి తో ముగియనున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క గారు ఇప్పటికె తెల్ల రేషన్ కార్డ్ దారులకు ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటన చేశారు,

**జూన్ 2 నుండి ప్రారంభానికి సన్నహాలు..**

జూన్ 2 నుండి 9 వరకు యువ వికాసం పథకం అనుమతి పత్రాలను అన్ని నియోజక వర్గ,మండల కేంద్రాలలో పంపిణీ చేస్తామని ఈ పథకం ప్రకటించిన నాటి నుండి సాంక్షన్ లెటర్ ఇచ్చే వరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని రాజీవ్ యువ వికాసం ఎంచుకున్నా పథకానికి కనీసం 3 రోజుల నుండి వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి తర్వాత గ్రౌ0డింగ్ ప్రకీయ పూర్తి చేసేందు యాక్షన్ ప్లాన్ సిద్దం చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్ర మార్క గారు పేర్కొన్నారు

## మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు

న్యూఢిల్లీ : వజ్రాల వ్యాపారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను రూ.13,850 కోట్ల మేరకు మోసంచేసి విదేశాలకు పారిపోయిన మెహుల్ ఛోక్సీని అరెస్ట్ చేసినట్లు బెల్జియం ధ్రువీకరించింది. మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలన్న భారతదేశం అభ్యర్థనను ఆ ప్రభుత్వం పరిశీలిస్తోంది. 65 ఏళ్ల ఛోక్సీ 2018 జనవరి 2న మనదేశం నుంచి విదేశాలకు పరారయ్యాడు. అప్పటి నుంచి అతడిని విదేశాల్లో పట్టుకుని మన దేశానికి రప్పించేందుకు సీబీఐ, ఈడీ కృషిచేస్తున్నాయి. ఏ ప్రిల్ 12న ఛోక్సీని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం తమదేశంలోనే నిర్బంధించినట్లు బెల్జియం న్యాయ శాఖ సోమవారం ప్రకటించింది. అంతకుమించి బెల్జియం వివరాలను ప్రకటించలేదు. మెహుల్ ఛోక్సీ, తన సహచరులు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై, 2014నుంచి 2017 వరకూ ఆ బ్యాంక్ నుంచి లెటర్స్ ఆఫ్ అండర్, ఫారిన్ లెటర్స్ ఆఫ్ క్రెడిట్ లను మోసపూరితంగా పొం దాడు. ఫలితంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు రు.6,097 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేరంలో అతడి మేనల్లుడు నీరవ్ మోడికి కూడా ప్రమేయం ఉంది. మెహుల్ ఛోక్సీఅరెస్ట్ మోడీ సర్కార్ సాధించిన భారత దౌత్య విజయం అని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తెలిపారు. ఛోక్సీని అప్పగించాలన్న బెల్జియం నిర్ణయం గొప్పది అని, అయితే అందుకు చాలా సమయం పట్టవచ్చునని మాజీ దౌత్యవేత్త కెపి ఫాబియన్ అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు ముంబై టెర్రర్ దాడుల్లో నిందితుడు తవూర్ రాణాను అమెరికా నుంచి రప్పించడానికి 17 సంవత్సరాలు పట్టిందని గుర్తుచేశారు. ఛోక్సీ విషయంలో ఆ విధంగా ఏళ్లు పట్టకుండా త్వరలోనే అప్పగింత జరగవచ్చునని ఆశిస్తున్నట్లు ఫాబియన్ తెలిపారు.బెల్జియంలో ఛోక్సీ అరెస్ట్ ను సవాల్ చేస్తూ అపీల్ చేస్తామని, అలాగే భారతదేశానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తామని మెహుల్ ఛోక్సీ న్యాయవాది విజయ్ అగర్వాల్ తెలిపారు. కేసు రాజకీయ స్వభావంతో కూడుకుని ఉండడం, భారతదేశంలో ఛోక్సీ ఆరోగ్య పరిస్థితికి సరైన చికిత్స పై ఆందోళనలు అన్న రెండు కారణాలపై తాము అప్పగింతను సవాల్ చేస్తామని ఆయన చెప్పారు.

## గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

(మొదటి పేజీ తరువాయి)

అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించు కోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించు కోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమ తించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచె దురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకా ల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకు న్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్



**అమరావతి** అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని..సమానత్వం, సాధికార తను అందించారని వైసిపి అధినేత జగన్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పిం చారు. తమ పాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామన్నారు. అణగారిన వర్గాలకు గౌరవం, న్యా యం కోసం ఎప్పుడూ పనిచేస్తామని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు.

పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.



అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

## పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు.



కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# భూ వివాదాలకు చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

చివరకు, భూముల వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్- 2025 (భూ భారతి)' చట్టాన్ని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. "తెలంగాణలో ధరణి పీడకలగా మారింది. తహసీల్దార్‌ను తగులపెట్టే స్థాయికి, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమైంది. సిరిసిల్లలో ఒక మహిళ అధికారుల చుట్టూ తిరిగినా.. తహసీల్దార్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో తాళిబొట్టును కార్యాలయానికి వేలాడదీసి.. సమస్యను పరిష్కరించాలని విజప్తి చేసే దాకా వెళ్లింది. కానీ, భూ వివాదాలకు రెవెన్యూ సిబ్బంది మూలమంటూ వారిని దోషులుగా, దొంగలుగా చిత్రీకరించి.. ఆ భూముల చట్టాలను కొద్దిమందికి చుట్టాలుగా మార్చి.. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, చెప్పినట్లే.. ప్రజల అభిప్రాయాలను సేకరించి.. రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి సరళంగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని చెప్పారు.తమ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని సంపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని దొంగలు, దోపిడిదారులు, అవినీతిపరులుగా చిత్రీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యక్తులు తప్పు చేస్తే కఠినంగా ఉంటామని, అంతే తప్ప వ్యవస్థను దోషిగా నిలబెట్టడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. ఇంత గొప్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరవేసే ప్రతినిధులు రెవెన్యూ సిబ్బందేనని, భూ భారతిని అమలు చేసేది వారేనని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామాలకు వెళ్లి.. ప్రతిష్ఠకు ఎక్కడ భంగం కలిగిందో.. అక్కడే ప్రక్షాళన చేసి, త ప్పులను కడిగేయాలని పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్లు నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఏ గ్రామానికి వెళ్లినా రైతులు భోజనం పెట్టి, గౌరవం ఇచ్చే విధంగా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.మనుషులకు ఆధార్ ఉన్నట్లే.. భూమికి భూధార్ తీసుకొస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రతి కమతానికి భూధార్ నంబర్ ఇస్తామని, భూమి సరిహద్దులను పక్కాగా కొలిచి కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కొలతలు వేసి.. హద్దులు నిర్ణయించి.. భవిష్యత్తులో ఏ సమస్యలు రాకుండా చట్టాలను బలోపేతం చేద్దామన్నారు.భూమిపై హక్కులు కోల్పోయిన రైతులకు తిరిగి హక్కు కల్పించే ఉద్దేశంతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సరళంగా.. సామాన్యులకు అర్థమయ్యేలా.. ఎటువంటి మతలబులూ లేకుండా తీసుకొచ్చిన అద్భుత చట్టమిదని చెప్పారు. "భూమితో పెనవేసుకున్న రైతుల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ ధరణి చట్టం తెచ్చారు. పదేళ్లపాటు అసెంబ్లీలో చర్చకు వచ్చిన ప్రతి సందర్భంలో ధరణి శాపంగా మారిందని, రైతుల హక్కులను కొద్దిమంది పెత్తందారుల కాళ్ల దగ్గర పెడుతున్నారని చెబితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 24 లక్షల ఎకరాలపై హక్కులను కాలరాశారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పాం.. చెప్పినట్లే చేశాం" అని తెలిపారు."కొత్త రాష్ట్రంలో కొత్త చట్టాలు చేయడం సాధారణం. కానీ, చట్టం చేస్తే అది ప్రజలకు చుట్టంలాగానో.. ఉపయోగకరంగానో ఉండాలి. కానీ, గత పాలకులు వారి స్వార్థం కోసం.. నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కూర్చుని చట్టం చేశారు. రూల్స్ లేవు. దొరగారికి ఏ ఆలోచన వస్తే.. అదే నిబంధన. వాళ్లు చెప్పినట్లు చేయలేదనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. ధరణి చట్టంతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఆస్తులు కాపాడుకోలేక.. రికార్డులో పేరు లేదని ప్రజలు పడిన ఆవేదన అంతా కాదు. భూ ఆసాములకు కంటి మీద లేకుండా చేశారు" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# పన్నుదారులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

## -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులపై వర్తింపజేస్తున్న రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిదారుల వడ్డీపై 50% రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని, వీటికి గడువు ఏప్రిల్ 30 వరకు మాత్రమేనని వెల్లడించారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు, ప్రత్యేక కౌంటర్లలో సైతం చెల్లించవచ్చున్నారు. అలాగే పురమిత్ర యాప్, మీసేవ, ఆన్లైన్ కేంద్రంలో సైతం చెల్లించవచ్చున్నారు. పన్నుదారులు సత్వరమే పన్నులు చెల్లించి రాయితీలను పొందాలని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ క్రిస్టోఫర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంబెడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

## రాజ్యాంగం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి.. ఎం.పి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14(రిపబ్లిక్ న్యూస్)**
రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. అంబెద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.. అనంతరం కేక్ కట్ చేశారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం రూప కల్పనలో కీలక పాత్ర పోషించడం తో పాటు దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు . అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు బడుగు బలహీన వర్గాల వారు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారన్నారు... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వారోత్సవాల పేరిట అందరికి రాజ్యాంగ పై అవగాహన కలిపిస్తుందన్న ఎం.పి, రాజ్యాంగంలో కలిపించిన హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు.. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న బీ.సీ, ఎస్సీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన అంబెద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి నాగరాజు, కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు.. అనంతరం వసతి గృహాన్ని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..

# అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

## - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14(రిపబ్లిక్ న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచి మనకు దిక్సూచిగా ఉంటూ నేటికీ మనలను ముందుకు నడిపిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాతగా, భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విశ్వ వ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించడం ద్వారా భారతదేశానికి దశ, దిశ చూపించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ జయంతిని దేశమంతటా పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భారతదేశ ప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు తపించిన కృషీవలుడని కమిషనర్ చెప్పారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది శేషాద్రి, మోహన్, తిప్పన్న, నూర్ అహ్మద్, దామోదర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా RSF విద్యార్థి నాయకులు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు నగరంలో ఉన్న సంఘసంస్కర్త మరియు భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రిపబ్లికన్ విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి మహేష్లి మాట్లాడుతూ రిపబ్లికన్ విద్యార్థి సమైక్య ఏర్పడడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.RSF రిపబ్లికన్ విద్యార్థి సమాఖ్య 1957లో డాక్టర్ అంబేద్కర్ సలహాతో RSF వ్యవస్థాపక చైర్మన్ బార్ రాజాభౌ ఖోబ్రగాడే స్థాపించారు, స్వాతంత్ర్యం తర్వాత భారతీయ విద్యార్థులు చదువుకోవడానికి మరియు ఎలా చదువుకోవాలనే సమస్యను ఎదుర్కొంటున్నారు, అందుకే సంబంధిత డాక్టర్ అంబేద్కర్ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడానికి అవసరమైన RSF ను రాజాభౌ బిల్ చేశారు, స్కాలర్షిప్ సమస్య వంటి సమస్యలను పరిష్కరించడానికి దేశ వ్యాప్తంగా RSF కమిటీ సభ్యులతో సహాయం అందించడం ప్రారంభించారు, స్వాతంత్ర్యం ప్రారంభంలో బాలికల విద్యను నిర్వహించడం నిషిద్ధం, అందుకే వారు మరియు వారి బృందం పాఠశాల మరియు కళాశాలలో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా మరింత ప్రేరేపించడం మరియు ఒప్పించడం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో RSF నాయకులు రవి, ప్రవీణ్ , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 26.27.28 తేదీల్లో కడప నగరంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**ఇంటర్మీడియట్ విద్యను మంత్రి నారాయణ సంస్థలకు ఈ కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలన్న ఆలోచనలు మానుకోవాలి**

**తల్లికి వందనం ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలి**

**సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 26 27 28 తేదీలలో కడప నగరంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను కర్నూలు నగరంలో సి ఆర్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎస్.మునేప్ప గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ మునెప్ప గారు,ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన ఈ రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి,,బ్రిటిష్ వారికి తత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ఏఐఎస్ఎఫ్ ఖండిస్తున్నామన్నారు.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తుందన్నారు మేము అధికారంలోకి వస్తే విద్యార్థులు కవి చేస్తా మీవి చేస్తామని కళ్ళు బుల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి 9 10 నెలలు గడుస్తున్నా గాని విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు.. మేం అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు 15వేల రూపాయలు ఇస్తామని తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం అమలు చేయలేము రేపు విద్యా సంవత్సరం నుంచి ఇస్తామన్నారు మరి ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎవరిని అడగాలని ప్రశ్నించారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మీ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు మరియు కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఉంటా ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు పెండింగ్లో ఉంటే సంక్రాంతి కానుకగా 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు మాకు కావాల్సింది 788 కోట్లు కాదు చంద్రబాబు నాయుడు గారు 3580 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలల గడుస్తున్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీ జీవో నెంబర్ 77 దాని మాట అసలు ఎక్కడ కూడా ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు తక్షణమే పీజీ విద్యార్థులకు శాపంగా మన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి, నగర నాయకులు మహేంద్ర,వరుణ్,రేవంత్,నాని,అజయ్,దేవ, నగర నాయకురాలు శివాని,మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం

## - రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్








**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని మౌర్య ఇన్లో కాన్ఫిడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రెప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ (కోవె), ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టిక్ పేరుతో చిరుధాన్యాలతో కేక్స్ , బిస్కట్స్ తయారీ పై జరిగిన మూడు నెలల శిక్షణా శిభిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మిల్లెట్స్ తో తయారుచేసిన కేక్, పీజా, ఇతర వంటకాలను పరిశీలించారు. అనంతరం శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మహిళలకు సొంతంగా ఆదాయం సంపాదించేందుకు మిల్లెట్స్తో వంటకాలు తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. మహిళలు సొంతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఏదైనా ప్రాజెక్టు తయారుచేసుకొని ముందుకొస్తే తమ ప్రభుత్వం తరుపున, తమ టిజివి సంస్థల తరుపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ల్యాండ్ అందుబాటులో ఉందని.. డిపిఆర్ తయారుచేసి ఇస్తే ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ల్యాండ్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ బీడీలు తయారుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మిల్లెట్స్ వంటకాలను తయారుచేస్తూ సంపాదించేలా స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం మిల్లెట్స్ వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ శిలాయ్ జాకీ, కోవె నేషనల్ డైరెక్టర్ సుమన్ కుమార్, కోవే ఇండియా నేషనల్ సెక్రటరీ అపర్ణ, జాయింట్ సెక్రెటరి రాధిక చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కర్నూలు అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు రైల్వేస్టేషన్ లో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14(రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు, డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నౌషాద్ ఆధ్వర్యంలో కర్నూలు రైల్వేస్టేషన్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి న రైల్వేస్టేషన్ మాస్టర్ శేషు, రైల్వే పోలీస్ ఫోర్స్ సి. ఐ వి. రామమోహన్, స్. ఐ ప్రేమ కుమార్, ఏ.స్ ఐ రమేష్ రెడ్డి, నివాళులు అర్పించారుఈ సందర్భంగా నౌషాద్ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగ%శీ% ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కామర్షియల్ ఆఫీసర్ షాషా వలి, ఆటో యూనియన్ నాయకులు శ్రీను, నరసింహ రెడ్డి నగర్ యువకులు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ పార్కు నీటి తొట్టిలో పడి బాలుడు మృతి





నంద్యాల క్రైం, ఏఫ్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా కేంద్రం మున్సిపల్ పార్క్ లో అయాన్ అనే విద్యార్థి మృతి చెందాడు. పార్క్ లో ఇటీవల ఫిల్టర్ బెడ్కు ఐదు అడుగులు గుంత తీశారు. గుంత పైన కప్పుకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. సోమవారం సాయంత్రం ఇద్దరు బాలురు ఆడుకుంటుండగా బాల్ గుంతలో పడిపోయింది. గుంతలో నీళ్ళ లోతు గమనించని ఇద్దరు విద్యార్థులు బాల్ కోసం దిగారు. సమీపంలో ఉన్నవారు గమనించి ఒకరిని రక్షించగా, అందులో అయాన్ అనే బాలుడు మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మునిపల్ అధికారులు, సిబ్బంది ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారో అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రాణం పోయేంత నిర్లక్ష్యంగా ఉన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సామాజిక న్యాయం మరియు
# సమానత్వం యొక్క నిజమైన విజేత

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి -జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

**జూపాడు బంగ్లా , ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:** బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు ముద్దుగా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త యొక్క విగ్రహ ఆవిష్కరణ జూపాడు బంగ్లా మండలంలో జరిగింది. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన ఆయన ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.

**ముఖ్య విజయాలు:**

**ముఖ్య పాత్రలు:**

- స్వతంత్ర భారతదేశపు మొదటి చట్టం , న్యాయ మంత్రి
- భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీ ఛైర్మన్

**- సామాజిక సంస్కరణలు:**

- అంటరానితనం మరియు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారు
- మహిళల హక్కులు మరియు కార్మిక హక్కుల కోసం వాదించారు
- 1956లో బౌద్ధమతంలోకి మారిన దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రారంభించారు



**- వారసత్వం:**

- ఆయన పుట్టినరోజును అంబేద్కర్ జయంతి లేదా సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటారు
- 1990లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర గౌరవం అయిన భారతరత్నను ప్రదానం చేశారు
- చరిత్రలో గొప్ప భారతీయులలో ఒకరిగా గుర్తుంచుకుంటారు

డాక్టర్ అంబేద్కర్ జీవితం గురించి కొన్ని అదనపు అంతర్దృష్టులు:

**-ప్రారంభ జీవితం:** మహర్ (దళిత) కులంలో జన్మించిన ఆయన పాఠశాలలో సామాజిక-ఆర్థిక వివక్ష మరియు వివక్షను ఎదుర్కొన్నారు.



**-విద్య:** కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు, 1927 మరియు 1923లో డాక్టరేట్‌లను పొందారు.

**- ప్రముఖ రచనలు:** కుల వ్యవస్థను విమర్శిస్తూ మరియు సామాజిక సంస్కరణ కోసం వాదిస్తూ "కుల నిర్మూలన" మరియు "శూద్రులు ఎవరు?" వంటి పుస్తకాలను ప్రచురించారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి :రేణుక రెడ్డి



**కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)** స్థానిక పెద్దపాడు గ్రామం వేదన్షి పాఠశాలలో మొదటి వార్షికోత్సవమ్ పోగ్రాం లో ముఖ్యఅతిగా పాల్గొన్న డిప్యూటీ మేయర్ రేణుక రెడ్డి గారు విద్యార్థులను ఉదేశించి సెల్ పోన్ వాడడం అలవాటు కాకూడదు అని విద్యా, క్రీడాలలో రాణించాలి అని తెలిపారు నా అనే గ్రామం పెద్దపాడు నా గ్రామ విద్యార్థులను పెద్ద పెద్ద విద్యాసంస్థల కు డితుగా చెయ్యాలి అనే ఉదేశ్యం తోనే వేదాంషి పాఠశాల ప్రారంబిచడం జరిగింది అదే స్థాయి విద్యను అందిచడం జరుగుతుంది అని పాఠశాల కరెస్పాండంట్ పరమేష్ గారు తెలిపారు. విద్యాతోనే అని సాధించగలం అని టీడిపి నాయకులు భూషణం రెడ్డి గారు తెలిపారు వార్షికోత్సవం లో విద్యార్థులు డాన్స్, డ్రామా, కరాటే విద్యార్థులు ప్రదర్శన చాలా అక్కట్టుకొన్నాయి ఈ కార్యక్రమం అధ్యాయపక బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ



**పాములపాడు ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకొని వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, నాయకులతో, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప మహానుభావుడు, మన భారతదేశానికే కాదు, ప్రపంచ దేశాలందరి వారికి కూడా చిరస్మరణీయులు అని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఒక దిక్సూచి లాంటిదనీ, ఇలాంటి గొప్ప రాజ్యాంగ నిర్మాతను మనమందరం మరొక్కసారి గుర్తు చేసుకునే అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా వుందని టేకూరి.రామ సుబ్బమ్మ ప్రజలకు తెలుగు దేశం కార్యకర్తలకు,నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ) అల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివ కుమార్, వేమా రెడ్డి,రత్నాకర్,కుటుంబ రావు,చిరంజీవి గౌడ్,నెంబర్ లక్ష్మన్న,యువరాజు,చిన్నస్వామి ఆచారి,నులక స్వాములు,జనసేన శేషు,గోవిందయ్య ఆచారి, ఎస్.వేమా రెడ్డి, నాగేశ్వర నాయక్,సుబ్బారావు,రాధ కృష్ణ,మద్దూరు ప్రసాద్,చంద్ర,యోసేపు,ప్రసాద్,కిరణ్,హుస్సేన్ షా,సురేష్,ఆంథోనీ,దార కిరణ్,శీలం. శ్రీనివాసులు,నాగేశ్వరావు, మున్నా,రాజేష్,బోనపల్లె వినయ్,విశ్వనాథం,పక్కిరయ్య,చిన్న సుబ్బయ్య, రవి కుమార్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మీ సాక్షి న్యూస్ నంద్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డక్క శ్రీకాంత్ కి బెస్ట్ సోషల్ సర్వీసెస్ అవార్డును అందజేసిన సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, ప్రజా సంఘాలు

**పాములపాడు ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-** పాములపాడులో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న రావడం జరిగింది. మీ సాక్షి న్యూస్ తెలుగు దినపత్రిక. నంద్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అయినటువంటి డక్క.శ్రీకాంత్ కి డాక్టర్ డి.నాగన్న మరియు ప్రజా సంఘాల నాయకులు కలిసి మీ సాక్షి తెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కి శాలువాలు కప్పి, అంబేద్కర్ జ్ఞాపకతో కూడిన బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డులు అందజేయడం జరిగింది. ఈ అవార్డు గ్రహీత డక్క.శ్రీకాంత్ మాట్లాడుతూ ఇక్కడ వచ్చిన వారందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ జయంతి అంటే ప్రపంచం మొత్తం



గర్వపడే రోజు అన్నారు. అంతేకాకుండా రాజ్యాంగం ద్వారానే సామజిక పదవులు ఇవ్వడం, రిజర్వేషన్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతోందన్నారు.ప్రతి పౌరుడికి ఓటు హక్కుని కల్పించిన గొప్ప నాయకుడు మేధావి,అంబేద్కర్ పుట్టినరోజు ఈరోజు వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారు అన్నారు. సమాజంలో అందరికి సమానత్వం ఉండాలని ఆయన పోరాడాడు. అంబేద్కర్ ఆశయాలు మనమందరం కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈరోజు నాకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అంతేకాకుండా ఇక్కడికి వచ్చిన ప్రజా సంఘాల నాయకులకు మరియు నాతోటి విలేఖరులకు నా ప్రత్యేక దన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల. అబ్రహం, మరియు నాగరాజు సోషల్ సర్వీసెస్ కామెన్ మాన్, వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ ఎస్ ఆర్.గోపాల్ , ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హక్కులను కాపాడుకుందాం...

### - ప్రమాదంలో రాజ్యాంగం... రాయలసీమ శకుంతల





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ప్రసాధించిన రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అణగారిన వర్గాలతోపాటు, ప్రతి ఒక్కరిపైన ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్,వైఎస్ ఆర్ ఐ సి సి నెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు.డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో రాయలసీమ శకుంతల . అశోక్ నగర్ వద్ద వున్న నిరాశ్రయ వసతి గృహంలో శకుంతల నాయకత్వంలో డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, లబ్ది చేకూరేలని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని, ఆర్థిక అసమానతలు పోవాలని తదితర అంశాలు పొందుపరుస్తూ ఆయన రచించిన రాజ్యాంగానికి నేటి పాలకులు తూట్లు పడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులకు విలువ లేకుండా పాలక వర్గాలు వ్యవహారిస్తున్న తీరు భాధ కలిగిస్తుందాన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ ప్రజలకు అందించిన హక్కుల కోసం పోరాడాలని అప్పుడే రాజ్యాంగం ప్రసాధించిన హక్కులు కాపాడుకోగలమని ఆమె పిలుపునిచ్చారు.నివాళ్లు అర్పించిన వారిలో ,కేర్ టెకర్ లతాశ్రీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అంబెడ్కర్ 134 జయంతి సందర్భంగా
# పాణ్యం లో చీరల పంపిణీ



**పాణ్యం, ప్రతినిధి ఏప్రిల్ ,14,ప్రజా రిపబ్లిక్ న్యూస్,** మండలం లోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించడం జరిగిది. ముఖ్య అతిధిగా స్థానిక మండల అభివృద్ధి అధికారి జి ప్రవీణ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి కోటయ్య, పాల్గొనడం జరిగినది.అనంతరం ఆయనకు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈసందర్భంగా పే బ్యాక్ సొసైటీ, అధ్యక్షుడు దేవ దత్తు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశాం. 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు.అర్పించారు, కార్యక్రమంలో అగ్రికల్చర్, అధికారి ప్రకాష్ రెడ్డి, రమణయ్య, రమేష్, మళ్ళీ,జాకీర్ హుస్సేన్, ప్రమిళమ్మ, యంర్పీఎస్ రాష్ట్ర నాయకులు గద్దల సమేల్, మద్దూర్ మాజీ సర్పంచ్ మద్దిలేటి, వనం వెంకటాద్రి, పెరుగు శివ ,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**కల్లూరు ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:.** కల్లూరులో డా. బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు కర్నూలు జిల్లా కల్లూరు మండలంలో యువకులు ఘనంగా నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు మండలంలో యువకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయునికి స్ఫూర్తిగా నిలుస్తుందనీ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మధు, సల్కాపురం సుమంత్, పృధ్విరాజ్, దిలీప్, నాని మరియు కల్లూరు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్ ) :** కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ హాజరై అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మహేష్ మనోహర్, శ్రీనివాసులు, పాల్గొన్నారు

# భారత జాతికి మార్గదర్శకుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

### : టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి

**నందికొట్కూరు, ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్) :** భారత జాతికి మార్గదర్శకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు.నందికొట్కూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడి జీవిత చరిత్రను మరియు అతను ఎదుర్కొన్న అవమానాలను వివరిస్తూ ఆయన ఆశయాల స్ఫూర్తి కోసం మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని అంబేద్కర్ కలలుగన్న సమాజం అంటరానితనం లేనటువంటి సమాజం కుల రహిత సమాజం ఆర్థిక అంతరాలు లేనటువంటి సమాజం బడుగు బలహీన వర్గాల



రాజ్యాధికారం అనే లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ పాటలు నడవాలని ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు సాగాలని అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి దిశా నిర్దేశాన్ని చూపినటువంటి మహా నాయకుడిని ఇంకా ఒక జాతికి ఒక కులానికి అంటగడుతూ మాట్లాడడం బాధాకరమని ఆయన మన భారతజాతికి మార్గదర్శకుడని మహోన్నతమైన వ్యక్తి అని రాజ్యాంగ రచనలు భాగంగా ముసాయిదా కమిటీని ఏర్పాటు చేస్తే ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న అగ్రవర్ణాలు ఎవరు సహకరించకపోయిన కఠోర దీక్షతో భారత రాజ్యాంగాన్ని పూర్తి చేసి భారత జాతికి అంకితం చేసిన మహా నాయకుడు అని గుర్తించాలని ఆయన ఒక కులానికో ఒక జాతికో నాయకుడు కాదని యావత్ భారతదేశానికి మహా నాయకుడు అని ఆయనను ప్రపంచ దేశాలు అన్ని మహా మేధావిగా గుర్తించి ఇంగ్లాండు లండన్ క్రీం బిడ్జి లాంటి పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవిస్తూ ఉంటే మన భారత దేశంలో ఇంకా ఆయనను ఒక జాతికి ఒక కులానికి అంటగట్టడం బాధాకరమని ఆయనను మన భారత జాతిలో మహా నాయకుడిగా గుర్తించాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా మనం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి తరిగోపుల నాగేశ్వరరావు మరియు కౌన్సిలర్లు సత్యనారాయణ, చాంద్బాషా, లాలు, టిడిపి నాయకులు శంకర్ గౌడ్ నాగన్న నాగరాజు జాన్ జమాల్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు

# మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలి

## ఆస్పత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి -రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్






**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 14:(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో రోగుల కందించే అన్ని సేవలు ఆన్లైన్ అయ్యే విధంగా కంప్యూటరైజ్డ్ చేయాలని మంత్రి ఆదేశించారు.. ఇండెంట్స్ ఇంకా మాన్యువల్ గా ఉంటున్నాయని, ఏదీ ఆఫ్ లైన్ లో ఉండకూడదని, ప్రతి ఒక్క సేవ ఆన్లైన్ చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు..

ఆస్పత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి %ఖజూఎంఅఎ% అధికారులను ఆదేశించారు. అత్యవసర విభాగాలకు సంబంధించిన నిర్వహణ పనులన్నీ కాంప్రహెన్సివ్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ (%జవీజ%) కింద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిఫ్టులు, జనరేటర్లు తదితర పనులన్నీ సీఎంసి కిందకు తీసుకోవాలని మంత్రి సూచించారు..ఏ పరికరాలైనా (%జవీజ%) కింద ఉండే విధంగా కొటేషన్ లు తీసుకోవాలని, తద్వారా నిర్వహణ బాగుంటుందని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో 24 గంటలు పవర్ ఉండేలా, కరెంట్ పోయిన వెంటనే కరెంట్ వచ్చే విధంగా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో సూచిక బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ రెండింటిలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.. హాస్పిటల్లో ఒక బ్లాక్ నుంచి ఇంకో బ్లాక్ వెళ్లేటప్పుడు, అస్తవ్యస్తంగా లేకుండా, ఒక క్రమ పద్ధతిలో ఉండే విధంగా డిమార్కేషన్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు..ఆస్పత్రి లో పందుల బెడద పై చర్యలు తీసుకోవాలని, ఇంతకుముందే పోలీస్ అధికారులను ఆదేశించామని, సంబంధించిన వారిని పిలిపించి మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీస్ అధికారిని ఆదేశించారు..ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు హాస్పిటాలిటీ కూడా బాగుండాలని, రోగులను రిసీవ్ చేసుకోవడం, వారిని గైడ్ చేయడం వంటి సేవలను అందించేందుకు ఇందుకోసం మెడికల్ స్టూడెంట్స్ సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు.. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తరచూ ఆసుపత్రిని సందర్శించి, రోగుల వైద్య సౌకర్యాలు, వసతుల కల్పన పై దృష్టి పెట్టి, వైద్యాధికారులకు తగిన సూచనలు చేయాలని మంత్రి సూచించారు..

హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను



వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. సెప్టెంబర్ లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్లైన్ కావాలన్నారు.. సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ నిర్వహణ కు సంబంధించి ఔట్ సోర్సింగ్ లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఆస్పత్రికి సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిర్వహణ పనులను నిర్వహించేందుకు ప్రతి రెండు బ్లాక్ లకు ఒక ఎలక్ట్రీషియన్ ను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్ పాడు కాకుండా ప్రొటెక్షన్ కవర్ ను ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

వంద ఎకరాల్లో ఆస్పత్రి ఉన్నా పార్కింగ్ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.. 5,6 తరగతులుగా విభజించి పార్కింగ్ ను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆసుపత్రిలో సరైన పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల, ఆసుపత్రి బయట ట్రాఫిక్ తగ్గిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు..అలాగే ఆస్పత్రి కి మరో గేటు ఏర్పాటు ఏర్పాటు విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..




ఆసుపత్రి సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు కమిటీ గా ఏర్పడి ఆస్పత్రి గేటు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. స్ట్రెచర్ బాయ్స్, ఆస్పత్రిలో మ్యాన్ పవర్ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని %ణవీజు% ని కోరారు.. ఆసుపత్రిలో విశ్రాం సదన్ ఏర్పాటుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చిందని, సి ఎస్ ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని, ఈ ఐదు సంవత్సరాలు ఆసుపత్రి అభివృద్ధి కి వీలైనంత సహాయ సహకారాలు



అందిస్తానని తెలిపారు.

ఆసుపత్రిలో పాముకాటు, కుక్క కాటుకు మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో మందులు ఇచ్చే ఫార్మసిస్టుల సంఖ్యను పెంచి, అక్కడ ఎక్కువమంది క్యూలో ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు ఎక్కువగా ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ కి వెళ్లే అవసరం ఉంటుందని, అక్కడకు వెళ్లినప్పుడు తాము గమనించింది ఏమంటే, అసలే ఆత్మీయులు చనిపోయి బాధతో ఉంటారని, కూర్చోవడానికి కూడా సౌకర్యాలు లేని పరిస్థితి ఉందని ఎంపీ తెలిపారు.., అక్కడ షెడ్స్,బెంచ్ లు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు..ఆసుపత్రిలో కేవలం ఒక క్యాంటీన్ ఉందని, మరి కొన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 100 ఎకరాల ఆసుపత్రి పరిసరాలను చెట్లను బాగా పెంచి వాతావరణం ఆకుపచ్చగా మరియు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు, సదుపాయాలు గురించి ఢిల్లీలో మాట్లాడవలసిన విషయాలు ఉంటే తెలియచేస్తే అక్కడ మంత్రులు, అధికారులతో మాట్లాడి, తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఎంపీ పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో చరిత్ర సృష్టించిన కేజీబీవీ విద్యార్థినులు

### పి . రంజిత్ బాషా, ఐఏఎస్,కలెక్టర్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాకు గర్వకారణమైన సందర్భంలో, కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పీ. రంజిత్ బాషా, ఐఏఎస్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీలు) విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో చరిత్ర సృష్టించారని ప్రకటించారు. సోమవారం ఉదయం, మూడు కేజీబీవీ విద్యార్థినులు వారి అద్భుతమైన విజయాలను జరుపుకునేందుకు కలెక్టర్ గారిని కలిసి అభినందనలు పొందారు. పంచలింగాల కేజీబీవీకి చెందిన టి. మానస 992 మార్కులు, గూడూరుకు చెందిన యు. సునిత 983 మార్కులు, మరియు ఓర్వకల్ కేజీబీవీకి చెందిన బి. హరీత 913 మార్కులు సాధించారు.జిల్లా కలెక్టర్ విద్యార్థినులను ఘనంగా సన్మానిస్తూ, వారి కృషిని, పట్టుదలని మరియు విద్యా ప్రతిభను ప్రశంసించారు. ఈ ఫలితాలు వారి ప్రతిఘటనశీలతకు మరియు నాణ్యమైన విద్య శక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.“పేదరికం ప్రతిభకు అడ్డుకాదు” అని పేర్కొంటూ, ప్రతిభావంతులైన ఈ విద్యార్థినులకు జిల్లా పరిపాలన సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. వారు అధిక ఆశయాలతో ముందుకు సాగాలని, అదే పట్టుదలతో వారి ప్రయాణాన్ని కొనసాగించాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులతో సమానంగా ఈ విద్యార్థినులు ప్రదర్శన చూపడం నిజంగా విశేషమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. ఇది జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు ఎంతగానో మెరుగుపడుతున్నాయని సూచిస్తుంది. విద్యార్థినులకు 2025 ఏప్రిల్ 15న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ మానవ వనరుల అభివృద్ధి మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రతిష్టాత్మక సన్షైన్ స్టార్ అవార్డులు అందనున్నాయి.కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కర్నూలు వారు, ఈ విజయం జిల్లాలోని ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలిచేలా చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వారు విద్యా ప్రావీణ్యంలో మరింత మంది విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.

## పేదలకు మంచి చేయాలన్నది డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానం

### ..గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెడతాం..

### ..రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)** పేద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టి.జి భరత్ నివాళు లర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రూ.2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కు, డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. మంత్రి టి.జి భరత్ వెంట ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మరణాలు తగ్గించాలి

### రొమ్ము, అండాశయ క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించి.. వైద్యం అందించాలి

### ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. చిట్టి నర్సమ్మ ఓమెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్) :మహిళలకు ప్రబలుతున్న రొమ్ము, అండాశయ క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించి వారి జీవన ప్రమాణాలు పెంచేలా వైద్యం అందించాలని సూచించారు ప్రభుత్వ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా. చిట్టి నర్సమ్మ. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నగరంలోని ఐఎంఏ భవన్ లో ఓమెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ చికిత్స, తదితర అంశాలపై జూనియర్ వైద్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా. చిట్టి నర్సమ్మ, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ముందస్తు వైద్య పరీక్షలు మరియు చికిత్స విధానాలలో పరిశోధనల ద్వారా లక్ష్యాలను సాధించవచ్చన్నారు. అనంతరం ఓమెగా క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు సీనియర్ సర్జికల్ అంకాలజిస్టు డా.బి రవీంద్ర బాబు , సీనియర్ రేడియోషన్ అంకాలజిస్టు డా. వెంకట రెడ్డి, డా. ఉమా మహేశ్వర రెడ్డి, మెడికల్ అంకాలజిస్టు డా. సుధాకర్ , ఐఎంఏ వైద్యులు డా. ఆర్‌సి నాయుడు, ప్రెసిడెంట్ మరియు డా. మాధవి , ట్రెజరర్ ఐఎంఏ మాట్లాడారు. ఈ సదస్సులో కర్నూలు, నంద్యాల, హైదరాబాద్ , గుంటూరు మరియు వైజాగ్ నుంచి ప్రముఖ క్యాన్సర్ల వైద్యులు పాల్గొన్నారు. డా. నాగ కిశోర్, డా. రవి శంకర్ సీనియర్ క్యాన్సరు వైద్యులు , ఓమెగా హాస్పిటల్ డా. ప్రకాశ్, డైరెక్టర్, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కర్నూలు పాల్గొని, ఆధునాతన శస్త్ర చికిత్స విధానాలు, మన భారత దేశంలో స్త్రీలలో ప్రబలుతున్న రొమ్ము, అండాశయ మరియు గర్భసంచి క్యాన్సర్ల గురించి చర్చించారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ పరస్పర సహకారంతో ప్రజలకు ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించి, మరణాలను నివారించ వచ్చని చర్చలు జరిపారు. సదస్సులో జూనియర్ వైద్యులు, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

## దోపిడీలు, బందిపోటు, దొంగతనము కేసులలో ముద్దాయి అరెస్టు

### ముద్దాయి వద్ద నుండి ఐదు తులాల బంగారు 30 తులాల వెండి 12 వేల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

### నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):** గౌరవ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది 2019వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల, గుంటూరు జిల్లాల పోలీసు స్టేషన్ల పరిధిలలో బందిపోటు, దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పి%శీ%చుకొని తిరుగు తున్న పాణ్యం చెంచు కాలనీకి చెందిన, ప్రస్తుతము పాములపాడు మండలము వేంపెంట గ్రామము, జగన్ కాలనీలో నివాసము ఉంటున్న చెంచు మేకల హనుమంతు (25) అను అతనిని ఈ సోమవారం పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల జంబులమ్మ గుడి ఆర్చి వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి బంగారు, వెండి ఆభరణములను మరియు కొంత నగదును సీజ్ చెయ్యడమైనది. ముద్దాయి మేకల హనుమంతు చెంచు దాసరి అంకన్న, చెంచు దాసరి హరిచంద్రుడు అను వారితో కలిసి జల్సాలకు అలవాటు పడి పాణ్యం నంద్యాల చుట్టు పక్కల గ్రామములలో రాత్రి సమయములలో పరిధిలలో బందిపోటు, దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు. వీరు గతంలో నంద్యాల జిల్లాలోని పాణ్యం, నంద్యాల తాలూకా, బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారు 21 బందిపోటు, దోపిడి, దొంగతనం కేసులలో, గుంటూరు జిల్లాలో కూడా బందిపోటు మరియు దారి దోపిడిలు చేసినారు, ఇతనితో పాటు గుంటూరు జిల్లాలో బందిపోటు, దారి దోపిడి చేసిన (1) ఆకుల లింగమయ్య, (2) దాసరి ఓబులేసు (3) దాసరి లింగమయ్య (4) ఇండ్ల రమణయ్య లకు మేడికొండనురు పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన నేరములకు యావజ్జీవ శిక్ష పడినది. అదే విదముగా ఈదలపాడు పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన రెండు కేసులలో ఒక్కొక్క కేసులో 7 సంవత్సరముల శిక్ష పడింది. ఇతను చాలా రోజుల నుండి కేసులలో ముద్దాయి అయినప్పటికి ఎవరికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతు నేరములు చేస్తూ ఉన్నాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషి%శీ%చిన పోలీస్ ఆపీసర్స్ ను, వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

# శ్రీమద్రామాయణము ధార్మిక జీవన మార్గదర్శిని

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ**

**శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రివర్యులు- టి.జి.భరత్**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రబోధించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయణమని, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదాగోకులం నందు నిర్వహించ బడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీమద్రామాయణంలోని విభిన్న అంశములపైన ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామీజీ రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించి, రామాయణ వైశిష్ట్యాన్ని, రామాయణం ద్వారా మనం అభివృద్ధి పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా ప్రబోధించారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతు దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నదని, ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాతృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. శ్రీరామచంద్రమూర్తిని లోకానికి అందించిన కౌసల్య, శ్రీరామ సేవలో తరించిన లక్ష్మణమూర్తిని అందించిన సుమిత్ర, వనవాసానికి వెళ్లమని నిర్దేశించి శ్రీరామ వైభవాన్ని లోకానికి చాటి చెప్పిన కైకేయి అనే ముగ్గురు మాతృమూర్తుల వైభవాన్ని వివరించారు. తదనంతరం శ్రీమద్రామాయణము మిత్ర ధర్మము అనే అంశంపై బి. సర్వజ్ఞ మూర్తి ప్రవచించారు. అన్ని ధర్మాల కన్నా స్నేహ ధర్మం చాలా గొప్పదని అలాంటి స్నేహం యొక్క విలువను చాటిచెప్పిన రామాయణం ఎంతో గొప్ప గ్రంథం అని వివరిస్తూ రామాయణంలోని దశరథుడు- రోమపాదుడు, దశరథుడు- జటాయువు, శ్రీరాముడు- గుహుడు, శ్రీరాముడు- సుగ్రీవుడు, శ్రీరాముడు- విభీషణుడు ఇలా విభిన్న వ్యక్తుల మధ్య ఉన్న స్నేహ ధర్మాన్ని వివరిస్తూ వారి స్నేహం సర్వకాలాలకు ఆదర్శనీయమని ఉద్ఘాటించారు. రామాయణ ప్రవచన యజ్ఞసంధానకర్తగా, సమన్వయకర్తగా డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. రామాయణ వైశిష్ట్యాన్ని రామనామ స్మరణ ప్రభావాన్ని వివరిస్తూ రామాయణం సర్వదా శ్రేయోదాయక మార్గ నిర్దేశకమని వ్యాఖ్యానించారు. సాయంత్రం మాదినేని మధుసూధన్ శ్రీమద్రామాయణం- గురు ధర్మం అనే అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం - కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కర్ణాటి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం - మానవీయ విలువలు అనేఅంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షులు టి. రమేశ్ గుప్త, పాతాలం సుబ్బారావు, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాపరివారం పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, అనురాధ, లలిత, సునిత, సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## జయలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా మెడికల్ సైన్స్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి. ఎస్ఎఫ్ఐ



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 14(రిపబ్లిక్ న్యూస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు ఆర్యన్, సహాయ కార్యదర్శిలు పృథ్వి, ఆదిత్య మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ జయలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా మెడికల్ సైన్స్ కాలేజీల విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టుకి తరగతులు నిర్వహించడం లేదు. విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్నాయి సబ్జెక్టులు చెప్పడం పూర్తి కాలేదని ఆందోళన చెందుతున్నారు. ఒక అంశం పట్ల సరైన అవగాహన లేకుంటే విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారు అని అన్నారు. అదేవిధంగా అమ్మాయిలు బాత్రూం కి వెళ్ళాలి అంటే ప్రిన్సిపాల్ రూమ్ లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలి సరైన వాష్రూమ్ లు కూడా విద్యార్థులకు లేవన్నారు. హాస్టల్ వసతిలో ఉన్నటువంటి విద్యార్థులకి సరిగ్గా భోజనం పెట్టకుండా నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకి సరైన సౌకర్యాలు కల్పించలేని కళాశాలకి ఉన్నత అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు అర్థం కావడం లేదు అన్నారు. విద్యార్థులు దగ్గర్నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారికి తగిన న్యాయం చేయలేని కాలేజీపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**బండి ఆత్మకూరు ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు వివిధ గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ మన్నే జ్ఞాన భరణం గ్రామస్తులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. భక్తి భావం ఉత్సాహంతో జరిగిన ఈ వేడుకలో గ్రామస్తులు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు అంబేద్కరిస్టులు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**విద్యార్థులకు సన్మానం:** ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ఈ కార్యక్రమంలో విశేషం. సాధికారత సాధనంగా విద్యపై డాక్టర్ అంబేద్కర్ యొక్క ప్రాధాన్యతను ప్రతిబింబిస్తూ, అట్టడుగున ఉన్న విద్యార్థుల విద్యా విజయాలను గుర్తించి ప్రోత్సహించడం కోసం డా. బి ఆర్ అంబేద్కర్ ఎంపవర్మెంట్ సొసైటీ ఈ చొరవ తీసుకుంది .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసత్వం భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన పాత్రకు మించినది. కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన, మహిళల హక్కుల కోసం పాటుపడిన, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించిన అగ్రగామి నాయకుడ కొనియాడారు.భారతీయ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి, ఆయన ఆదర్శాలు తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు.ఏ .కోడూరు గ్రామంలో జరిగిన వేడుక డాక్టర్ అంబేద్కర్ భారతీయ సమాజంపై చిరస్థాయిగా నిలిచిన ప్రభావానికి నిదర్శనంగా నిలిచింది.కార్యక్రమానికి హాజరైన వారికి మిఠాయిలు పంచి, ఈ సందర్భంగా ఆత్మీయతను చాటారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు నాగరాజు, మనోహర్,గ్రామస్తులు , యువకులు, స్కూల్ పిల్లలు మరియు అంబేద్కరిస్టులు వేడుకలో చురుకుగా పాల్గొన్నారు. అలాగే మండలంలోని సోమయాజుల పల్లె గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పూల వెంకటసుబ్బన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వర దంపతులకు వైభవంగా పల్లకీ సేవ





**మహానంది, ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని ,హనుమంతశర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

## సెక్యులరిజాన్ని కాపాడాలి

**: వైసిపి పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి.**





**నందికొట్కూరు ,ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్) :** వక్ఫ్ బోర్డు సవర్ణ బిల్లు ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించేలా చేయడానికి తప్పు పడుతున్నట్లు, వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమస్య మాత్రమే కాదని , అన్ని వర్గాల ఆస్తులు దోచుకుని బడా కార్పొరేటర్లకు దోచిపెట్టె చర్య అని సెక్యులరిజాన్ని కాపాడాలని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే, వైకాపా సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి విమర్శించారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో ముస్లిం మైనార్టీ సంఘాలు, మరియు ప్రజా సంఘాలు మైనార్టీ నేత దౌలత్ భాషా ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈద్గా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. నిరసన ర్యాలీలో భాగంగా కేజీ రహదారిపై ముస్లిం సోదరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, వైకాపా సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి "వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని కోరుతూ దువా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం నేడు పార్లమెంట్లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టడంపై భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య దేశమని , ఏ మతానికి కులానికి సంబంధించినదనీ కాదన్న విషయం బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బీ వెంకటస్వామి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రజలు వామపక్షా సంఘాల నేతలు, సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయమే మా లక్ష్యం

**: ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.విజ్జి మాదిగ**



**నందికొట్కూరు ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్) :**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి దళిత బడుగు బలహీన వర్గాల మహాత్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నంద్యాల జిల్లా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్జి మాదిగ అన్నారు. సోమవారం 134వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమరాజు మాదిగల ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం అంటే ఆయన జయంతి రోజున, వర్ధంతి రోజున పూల దండలు వేసి నివాళులు. అర్పించడం కాదన్నారు. ఆయన ఆశయం బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉద్యోగాలలో సమానత్వం పాటించినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు. దళిత జాతి పై సమానత్వం కోరని నాయకుడు కూడా ఈరోజు వేదికలెక్కి ప్రసంగిస్తుంటే ఆయన రాసిన రాజ్యాంగం పట్ల. అవగాహన లేని నాయకులు ఈరోజు కైనా మా దేవుని గుర్తించారంటే గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నందికొట్కూరు మండలం ప్రచార కార్యదర్శి రాము మాదిగ, మిడుతూరు. మండల నాయకులు బందెల వెంకటేశ్వర్లు మాదిగ శే.నందికొట్కూరు ఏబీఎం. పాలెం .నాగరాజు.కోనేటమ్మపల్లి రత్నం మాదిగ.పెద్దమనుషులు మహేష్ మాదిగ.రాజేష్.నాగేశ్వరావు మాదిగ మరియు కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల పట్టణ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు ఉందని ఒకటవ పట్టణ సుధాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. కావునా ఎటువంటి ర్యాలీలకి, ధర్నాలకి, ఊరేగింపులకు అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ శ్రీశైలం బందోబస్తులోను, ఇతర బందోబస్తులలోనూ ఉన్నందున ఎవరికీ అనుమతి ఇవ్వడము లేదు. ఎవరైనా ర్యాలీలు ధర్నాలు, ఊరేగింపులు చేయాల్సిన వారు ఖచ్చితముగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలి అలా కాకుండా ఎవరైనా అనుమతి లేకుండా చేస్తే అడ్డుకోడమే కాకుండా చట్ట ప్రకారము కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు

## వరి పైరుకు గడ్డి మందు పిచికారి.. ఇరువురు పై కేసు నమోదు

**బండి ఆత్మకూరు,ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని సొంత చేతిలో గ్రామానికి చెందిన మిద్దె నాగమ్మకు చెందిన ఎకరా 50 సెంట్లు విస్తీర్ణం గల పొలంలో వరి పంట సాగు చేశారనీ ఎస్సై జగన్మోహన్ తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన ఆరే సుదర్శనం, కౌలూరి భాగ్యమ్మ అనే ఇరువురు వరి పైరు పై గడ్డి మందు పిచికారి చేసి సుమారు 90 వేల రూపాయలు నష్టం కలిగించారని బాధితురాలు చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

## ఆదివాసుల మునుగడకు రాజ్యాంగమే స్ఫూర్తి



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):-**
బజార్ హత్నూర్ మండలం ఎల్లయ్య పల్లెలో గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా చేయడం జరిగింది. బాబా సాహెబ్ రాసిన రాజ్యాంగమే ఆదివాసులకు స్ఫూర్తి రాజ్యాంగం ఆదివాసుల ప్రత్యేక హక్కులు, రిజర్వేషన్ కల్పించి ఈ దేశంలో మొదటి స్థాయిలో ఉంచడం జరిగింది. తను రాజ్యాంగం రాయకపోతే ఈ దేశ పరిస్థితి ఎలా ఉండేదో తెలియకపోయేదని బీఎస్పీ జోనల్ కన్వీనర్ మేస్రం జంగు బాపు గారు అన్నారు. వార్డ్ మెంబర్ మేస్రం నగేష్, మెస్రం రాజు, మెస్రం మనోజ్ కుమార్, సీడం అజయ్, సురేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## అరటి పొలంలో వ్యక్తి అనుమానాస్పద మృతి





**మహానంది, ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది నుంచి నంద్యాల వెళ్లే మార్గంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఉన్న అరటి పొలంలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఎవరైనా నిప్పటించారా? అనే విషయాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న సీఐ శ్రీనివాసులు రెడ్డి, మహానంది, బండిఆత్మకూరు ఎస్ఐలు రామ్మోహన్ రెడ్డి, జగన్మోహన్, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నంద్యాల జిల్లా ఫోరెన్సిక్ విభాగం పోలీసులు మృతదేహం వద్దకు వచ్చి వేలిముద్రలు సేకరించారు. మృతి చెందిన వ్యక్తి మెడలో ఆంజనేయ స్వామి డాలర్ ఉన్నట్లు గుర్తించారు. వయసు సుమారు 40 నుండి 50 ఏళ్ల మధ్యలో ఉంటుంది అని పోలీసులు తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే మహానంది ఎస్ఐకి సమాచారం అందించాలన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

(మొదటి పేజి తరువాయి)
కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి, బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కూడా జరిగింది. గత కొద్ది రోజులుగా కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సైతం నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇది ముస్లింల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శిస్తున్నారు. అయితే, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ఈ సవరణలు చేశామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనికి విరుద్ధంగా, ఈ సవరణలు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని నిరసనకారులు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కొనసాగిస్తామని ముస్లిం సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని వారు తేల్చిచెప్పారు.

## రాజ్యాంగ రథసారథి జయంతి ఉత్సవాల్లో బజార్ త్నూర్ మండల బిజెపి అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):-** బజార్ త్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో బజార్ హత్నూర్ మండల బిజెపి అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టి భారతదేశానికి ఒక నిర్మాణాత్మక సూచికను అందించారన్నారు,మన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా పేరు గడించడానికి కారణం అంబేద్కర్ అన్నారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయనను వర్ణించారు.అంబేద్కర్ బలహీన వర్గాలకే కాకుండా భరతజాతి అంతా గర్వించే విధంగా చేసిన మహోన్నతవ్యక్తి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బజార్ హత్నూర్ మండల బిజెపి నాయకులు నానం రమణ, ఆల్క గణేష్, గోసుల గణేష్ కానిందే మారుతి కార్యకర్తలు పాల్గొన్నారు

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

**- ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్**

**- ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి**




**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):-** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ , ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వారు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ బిల్లులు ప్రవేశపెడుతోందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదులకు సంబంధించిన కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రయాణికులకు శీతల పానీయాల పంపిణీ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14( రిపబ్లిక్ న్యూస్)**



డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో వివేకానంద చౌరస్తా(జగిత్యాల ఎక్స్ రోడ్ ) వద్ద ప్రయాణికులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనానికి, తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం రోజంతా సుమారుగా 100 మందికి నిమ్మరసం, ఫ్రూట్ జ్యూస్, మజ్జిగ, అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన.....

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేశారు 101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూరాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని కాపాడుకోవాలంటే బహుజనులందరూ అగ్రవర్ణ పార్టీలకు స్వస్తి పలకాలి:-డాక్టర్ డి.నాగన్న(సామాజికవేత్త)

### పాములపాడులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి








పాములపాడు ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:-భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని కాపాడుకోవాలంటే బహుజనులందరూ అగ్రవర్ణ పార్టీలకు స్వస్తి పలకాలని సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పాములపాడు లో, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు నల్లమల.అబ్రహం, కలబండి.అంకన్న ల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని సంఘాల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్134వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా సామాజిక రాయలసీమ మహాసభ కన్వీనర్ డాక్టర్ డి.నాగన్న, పాములపాడు ఎస్సై-కే.సురేష్ బాబు, ప్రభుత్వ ఆయుర్వేద విద్యాధికారిణి డాక్టర్ డి.సావిత్రి, వివేకనంద విద్యావియార్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్. గోపాల్, ఎంపీపీ- టీ.సరోజినీ వర్జినియ, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, మాల మహానాడు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, వాడాల త్యాగరాజు, దేవ భక్తుడు, కలబండి.నాగరాజు, కే.బాలస్వామి, ఎంప్లాయిస్ అండ్ ఎంప్లాయర్ కేంద్ర అధ్యక్షులు కల్లూరి.పెద్ద మస్తానయ్య, బీఎస్పీ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు పల్లె.చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి. మురళీమోహన్, జాతీయ బిసి సంఘం కార్యదర్శి డాక్టర్ బత్తుల.సజీవరాయుడు, ముస్లిం మైనార్టీ సంఘం నాయకుడు సోడాబాషా, సిఐటియు మండల కార్యదర్శి మేకల.రాజు, తదితరులు పాల్గొని, మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు ముద్దుగా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన ఆయన ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు.ఆయన సాధించిన ముఖ్య విజయాలు:-స్వతంత్ర భారతదేశపు మొదటి చట్టం మరియు కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీ ఛైర్మన్ గా ఉన్నారన్నారు.ఆయన సామాజిక సంస్కరణలు:- అంటరానితనం మరియు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారన్నారు.మహిళల హక్కులు మరియు కార్మిక హక్కులకోసం వాదించారన్నారు. 1956లో బౌద్ధమతంలోకి మారిన దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు.

వారసత్వం:- ఆయన పుట్టినరోజును అంబేద్కర్ జయంతి లేదా సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. 1990లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర గౌరవం అయిన భారతరత్నను ప్రదానం చేయడం జరిగిందన్నారు.

చరిత్రలో గొప్ప భారతీయులలో ఒకరిగా గుర్తుంచుకుంటారన్నారు.

డాక్టర్ అంబేద్కర్ జీవితం గురించి కొన్ని అదనపు అంతర్దృష్టులు

ఆయన ప్రారంభ జీవితం మహర్ (దళిత) కులంలో జన్మించిన ఆయన పాఠశాలలో సామాజిక-ఆర్థిక వివక్ష మరియు వివక్షను ఎదుర్కొన్నారన్నారు.

ఆయన విద్య కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు, 1927 మరియు 1923లో డాక్టరేట్‌లను పొందారన్నారు.

-ప్రముఖ రచనలలో కుల వ్యవస్థను విమర్శిస్తూ మరియు సామాజిక సంస్కరణ కోసం వాదిస్తూ "కుల నిర్మూలన" మరియు "శూద్రులు ఎవరు?" వంటి పుస్తకాలను ప్రచురించారన్నారు. అనంతరం వివిధ ప్రజాసంఘాల నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరికి మాల మహానాడు నాయకులు కే. అంకన్న, ఎన్.అబ్రహం, ముఖ్య అతిథులతో కలిసి శాలువాలు కప్పి, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అంబేద్కర్ జ్ఞాపికలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, మహిళా సంఘాల నాయకులు, బహుజనులందరూ పాల్గొనడం జరిగింది.

## కొమురవెల్లి మల్లన్న దేవస్థానం ఆదాయం రూ.45 కోట్లు..!!




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్14 (రిపబ్లిక్ న్యూస్)** భక్తుల కొంగు బంగారం తెలంగాణా లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.45 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఈవో అన్నపూర్ణ తెలిపారు. ఆదివారం ఆదాయ, వ్యయ వివరాలను ప్రకటించారు. ఈ ఏడాదిలో టికెట్లు, సేవాల ద్వారా రూ. 8. 39 కోట్లు, ప్రసాదాల విక్రయాలు రూ. 6. 31 కోట్లు, హుండీ లెక్కింపులు రూ. 7.59 కోట్లు, పెట్టుబడులు రూ.12.51కోట్లు, వడ్డీలు రూ.92.25 లక్షలు, లీజ్ అండ్ లైసెన్సులు రూ.2.88 కోట్లు, అన్నదానం రూ.25.72 లక్షలు, ఇతర ఆదాయం రూ.81. 78 లక్షలు, అడ్జెస్ట్మెంట్స్ రూ. 63.30 లక్షలు, ప్రారంభ నిల్వ రూ.55. 60 లక్షలు, బ్యాంక్ బ్యాలెన్స్ రూ.5. 03 కోట్లతో కలసి మొత్తం రూ. 45. 81 కోట్లు వచ్చినట్లు వెల్లడించారు.వ్యయాల కింద ఉత్సవాల నిర్వహణకు రూ.95. 78 లక్షలు, ప్రసాదాల తయారికీ రూ.4.08 కోట్లు, ఎస్టాబ్లిష్మెంట్ చార్జీలు రూ. 5.72 కోట్లు, స్టాటుటరీ చెల్లింపులు రూ.3.18 కోట్లు, అడ్జెస్మెంట్ రూ.12.77 కోట్లు, ఇతరాలు రూ.74. 72 లక్షలు, అన్నదానం రూ.36.10లక్షలు, జాతర నిర్వహణకు రూ.94.89లక్షలు, వేతనాలు రూ.1.61 కోట్లు, నిర్మాణాలు రూ.5. 69 కోట్లు, శానిటేషన్ కు రూ.1.03 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ముగింపు నిల్వగా రూ. 15.10 లక్షలు బ్యాంకు నిల్వ రూ.7. 02 కోట్లు ఉన్నట్లు చెప్పారు. గతేడాది నికర ఆదాయం రూ18.74 కోట్లు రాగా ఈ సంవత్సరం రూ.20. 98 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే 2. 23 కోట్లు అధికంగా వచ్చిందని అధికారులు వెల్లడించారు.

## ఎండపల్లి మండలంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబారిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ దుర్గం లక్ష్మీ -తిరుపతి, మాజీ ఎంపీటీసీ జాడి సుజాత - రాజేశం, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు ఎలుక రాజు యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. రాజారాం పల్లి లోని వివేకానంద చౌరస్తా వద్ద ఎండపల్లి మండల అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చుంచు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, యువత కృషి చేయాలని, విద్యావంతులైన బడుగు బలహీన వర్గాలకు చెందిన యువకులు బానిస బతుకులు మానేసి, బహుజన రాజ్యాధికార సాధన దిశగా పయనించాలని పేర్కొన్నారు ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంత కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, రాజారాంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, గాజుల మల్లేశం, మారేడుపల్లి, అంబారిపేట, తాజా మాజీ సర్పంచ్ లు గందం లక్ష్మినారాయణ, దుర్గం లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలుక భగవాన్ యాదవ్, యాదవ్, యాదవ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, తంగళ్లపల్లి చక్రపాణి, జాడి రాజేశం, అరెల్లి మహేష్, గాదం భాస్కర్, దర్శనాల నరేష్, ఆరెల్లి లక్ష్మణ్, సదన్, కేడం విజయ్ కుమార్, జాడి శ్రవణ్,అరికిల్ల మహెందర్, గందం తిరుపతి, మేరుగు జాని తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎక్కడ ప్రభుత్వ అధికారులు విధిగా పాల్గొనాల్సి ఉండగా, అధికారులంతా గైర్హాజరవడం కోసమెరుపు.



## అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఘన నివాళులు

**పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, దళిత సంఘము నాయకులు**

**పెద్దపల్లి జిల్లాలో పలు గ్రామాలలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ , ఎమ్మెల్యే విజయ రమణరావు ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)** అంబేద్కర్ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో ధర్మారం, ధర్మపురి, సుల్తానాబాద్,పెద్దపల్లి గోదావరిఖని లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అణగారిన వర్గాల గొంతుకగా అంబేద్కర్ ఉండి సమ సమాజ స్థాపన కోసం గొప్ప రాజ్యాంగం రూపొందించారని, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని అన్నారు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం లో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని దానిని ప్రతీ ఒక్కరు తిప్పికొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ దేవి కిషోర్, నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగయ్య, బొల్లి స్వామి, సుంచు మల్లేశం కంసాని ఎల్లయ్య రాచమల్ల సత్యం మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను
# యువత స్ఫూర్తిగా తీసుకోవాలి









## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14 , రిపబ్లిక్ న్యూస్ :-** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవరణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధనైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు.

జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్చడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ గారు ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి ఛైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీవుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ నేపథ్యంతో రూపొందించిన జానపద, ఫోక్ డాన్స్ విద్యార్థినిలు ఇచిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవలి వెలువడిన ఇంటర్మీడియట్, వొకేషనల్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాలను ప్రధానం చేశారు.









## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్
# సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్









**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14 , రిపబ్లిక్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొమ్మలసత్రం బ్రిడ్జి క్రింద వున్న వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భరత జాతికి ఎనలేని సేవలు అందించారని.... ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, కార్యాలయం ఎదుట మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం -డాక్టర్ రామకృష్ణ





**సిరివెళ్ల, ఏప్రిల్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని బిజెపి నేత డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గోవిందపల్లి గ్రామంలో వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ రామకృష్ణ, బిజెపి మండలాధ్యక్షుడు విజయ్ కృష్ణ దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి నేత డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ భరత జాతికి ఎనలేని సేవలు అందించారని.... ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని ఆయన అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**నంద్యాల ఏప్రిల్ 14( రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త మరియు అంటరానితనం, కుల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నంద్యాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నగరం, బొమ్మల సత్రంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించింది.ఈ కార్యక్రమం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ యొక్క శ్రీ అరవింద శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ ఆర్ ఎస్ ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ప్రాంత సహసేవ ప్రముఖ్ మనోహర్ , నంద్యాల జిల్లా కార్యవాహ రఘురాం , ప్రాంత సక్షం కార్యకారిణి సుబ్బారావు , విభాగ్ పర్యావరణ ప్రముఖ్ పిన్నాక పాణి మరియు నగర, జిల్లా స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డాక్టర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన అనంతరం, ఆయన చేసిన గొప్ప కృషిని, భారత సమాజానికి ఆయన అందించిన విశిష్టమైన సేవలను నాయకులు కొనియాడారు. ముఖ్యంగా రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన అవిరళ కృషిని స్మరించుకున్నారు. అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని వారు అన్నారు.వారి ఆశయాలను కొనసాగించాలని, సమాజంలో సమానత్వం మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చైన్ స్నాచింగ్ పాల్పడిన ముద్దాయిల అరెస్టు

**ముద్దాయిల వద్ద నుండి సుమారు 40 గ్రాముల (4 తులాల) బరువు గల బంగారు తాళిబొట్ల గొలుసు-01, 23.00 గ్రాములు బరువు గల బంగారు గొలుసు, హైదారాబాద్ నగరములో దొంగతనము చేసిన హెూండా షైన్ బ్లాక్ కలరు " టిఎస్ 09 జిఎఫ్9479 మోటార్ సైకల్ ను రికవరి**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, ఏఫ్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):** గత కొద్దినెలలుగా నంద్యాల టౌన్, ఆత్మకూరు పరిదిలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడి నంద్యాల జిల్లా, నంద్యాల 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి కోటవీధి లో సత్యనారాయణ స్వామి గుడి సమీపములో 11.02.2025వ తేదిన రాత్రి సుమారు 9.20 గంటల కాలమప్పుడు డోన్ టౌన్ నెహ్రూ నగర్ కు చెందిన మహిళ రేగటి ఆది లక్ష్మి, వయస్సుబీ50సం//లు, భర్త పేరుబీలక్ష్మి శేఖర్ రెడ్డి అను ఆమె జగజ్జనని నగర్ గుడిలో పూజ ముగించుకొని వస్తుండగా, ఆమె మెడలో ఉన్న సుమారు 40 గ్రాముల(4 తులాల) బంగారు తాళిబొట్ల గొలుసును, కర్నూల్ జిల్లా, మద్దికేర గ్రామము, మండలానికి చెందిన %ూ%1.దూదేకుల షాహిద్ వలి, వయస్సుబీ 25 సంవత్సరాలు, తండ్రి పేరుబీ దూదేకులపీర అను అతను మరియు అతనికి వరుసకు తమ్ముడు అయిన కర్నూల్ టౌన్ పందిపాడు కు చెందిన %ూ%2.పింజరి దస్తగిరి, వయస్సు బీ25 సం//లు, తండ్రి పేరుబీ పింజారి హుస్సేన్ లు చైన్ స్నాచింగ్ చేసి మోటార్ సైకల్ పై పరారీ కావడము జరిగినది. కావున వారిని సోమవారం ఇద్దరినీ నంద్యాల టౌన్, ఆర్కే.ఫంక్షన్ హాల్ సమీపములో అరెస్ట్ చేసారు. ముద్దాయిల వద్ద నుండి సుమారు 40 గ్రాముల (4 తులాల) బరువు గల బంగారు తాళిబొట్ల గొలుసు-01, 23.00 గ్రాములు బరువు గల బంగారు గొలుసు, హైదారాబాద్ నగరములో దొంగతనము చేసిన హెూండా షైన్ బ్లాక్ కలరు " టిఎస్ 09 జిఎఫ్9479 మోటార్ సైకల్ ను రికవరి చేయడమైనది. రికవరీ చేయబడిన పై వాటి విలువ సుమారు రూ.2,50,000/- లు ఉంటుంది. వీరిలో ఏ1 దూదేకుల షాహిద్ వలి పై గతములో హైదరాబాద్ నార్సింగ్ పోలీసు స్టేషన్ పరిధిలో, వెల్దుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ చేయబడి రిమాండ్ కు వెళ్ళి రావడము జరిగినది. %ూ%2.పింజరి దస్తగిరి అను అతను ఆత్మకూరు పోలీసు స్టేషన్, నంద్యాల 1 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో తనకు అన్న అయిన షాహిద్ వలి తో కలసి చైన్ స్నాచింగ్ కు పాల్పడటము జరిగినది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com